





::విశాలానగరం వెలుపలి ఉద్యానం. రాకుమారి చందన సఖులతో విహరిస్తున్నది::

చెలులు :

పూలలోపల తేనె
　　పులకరించెను తెమ్మ
గాలిలోపల వలపు
　　తూలిపోయెను రమ్మ

ఒక చెలి:

బాలికా మదనేంద్ర
　　బాలికా రావే
లీలగా ఓరగా
　　ఏల తిరుగాడెదవు ?

చెలులు :

పూలలోపల తేనె పులకరించినదే
గాలిలోపల వలపు తూలిపోయినదే

చందన :

శాంతిలేదే నాకు సకియలారా యిచట
అంతుచిక్కని దిగులు గొంతునొక్కనదే

చెలులు :

ఎందుకే చందనా ఎందుకే దిగులూ
ఈ వింత ప్రకృతితో ఏకమైపోవే....(పూల)

చందన :

అటుచూడుము చెలియా. న
న్నటి విరికన్నియను రాల్చినది తుమ్మెద అ
క్కట జీవుల బాధించిన
బొటబొట కన్నీరు గారు చూడగలేనే!
నే నిటా కూర్చుంటాను. మీరు తిరిగిరండి.

(పాడుతూ చెలులు వెడతారు)

చం. (భయంతో) అమ్మో .......

(ఎవరో భర్రుననచ్చి ఎత్తుకపోయిన శబ్దం- విమానంలాటి చప్పుడు )

విద్యా: అబ్బ, ఏమి ముగ్ధ మోహాన సౌందర్యమిది. మా విద్యాధరులలోనే లేదే.

చం. ఎవరు మీరు ? ఎందుకు నన్నిలా ఎక్కడికి తీసుకపోతున్నారు. విడవండి.

విద్యా: నేనొక విద్యాధరుడను, మా లోకం లోకి తీసుకపోతున్నాను నిన్నక్కడ నా దేవేరిని చేసుకుంటాను.

చం : వదలండి-ఇది ధర్మంకాదు ఇదేనా మీ విద్యాధరుల నీతి. శాంతిలేక తపిస్తున్న రాచకన్నెను ఒంటరిగా చూచి చెఱపడతారా ?

విద్యా: చెఱకాదిది విముక్తి నీ జగన్మోహ 'నాకారం నన్ను ఆకర్షించింది నీ సౌందర్యం....

చం : హుఁ, సౌందర్యం. ఎంత విత్తి! అందా లన్నీ అనుక్షణం అరిగిపోతున్నవే—రూపం క్షణికం. శీలం శాశ్వతం. పరులను బాధించడం, కరుణకు దూరంగావడం—అబ్బ లోకం కాదిది నరకం—

విద్యా: రాకుమారీ....

చం: అయ్యో నన్ను వదలిపెట్టండి నాకు ఏ ప్రేమా ఏ అనురాగమూ అర్థం కాదు— పర హృదయాన్ని బాధించడం ప్రేమ కాదు. ఇలా బలిపిల్లలా నన్ను కొనిపోతూ ప్రేమ అంటారేమిటి ? తుచ్ఛ కామం—

విద్యా: ఓసి అరసికురాలా, నీ బ్రతుకు బ్రద్దలై పోయిందిలే పో—ఈ అడవిలో పడ వేసి పోతాను, అనురాగాన్ని అనుభవించలేని నీకు అడవిలోనే శాంతి....

(అడవి మృగాలూ కీచురాళ్ళూ కా అడవిని సూచించే ధ్వనులు)

చం. అబ్బ ఎంత భయంకరమైన అరణ్యం. ఎక్కడికని వెతతాను ఎవరు దారి చూపుతారు. ఎంత నిర్దయులో....లోకంలో కరుణే కరవైపోతున్నదే ? ఔను. మనుషుల కన్నా ఈ మృగాలే మంచివేమో!

(మనుషుల చప్పుడు —గుర్రాల చప్పుడు)

వర్త: ఎవరమ్మా నీవు ?

చం: అభాగ్యురాలిని బాబూ ఎక్కడికి వెళ్ళలేక చిక్కుపడి పోయాను. కాస్త అడవి దాటించి పుణ్యం కట్టుకోండి. దేవతల్లా కనిపించారు.

వర్త: మేము వర్తకం కోసం వెళ్ళి వస్తున్నాం, మరేం భయంలేదు. రూతోరండి. మీా రేదో ఎంత కన్నెరుగని రాచ కన్నెలా ఉన్నారు.

చం: రాజులో రౌతులో—అందరూ మానవులే బాబూ. ఎవరికెప్పుడు ఏ దురవస్థ వస్తుందో ఎవరికి తెలుసు.

రాజా రాణా ఛత్రపతి
హాథియన్కే అసవార్

సుఖనా సబకో ఏక్‌దిన
జానీ జానీ వార్.......

(శబ్దం దూరం అవుతుంది)

(వర్తకుని యింటో)

చం: బాగా చూస్తున్నాడే వర్తకుడు. కానీ ఎక్కడికో వెళ్ళిపోవాలి. జ్ఞానమార్గం చూపాలి.

ధనకనక కంచన రాజసుఖ.
సబహీ సులభకర జాన్
దుర్లభహై సంసారమే
ఏకి ఆధారభ జ్ఞాన్—

వర్త: ఏం చందనా, మా యింట్లో సుఖంగా వున్నావుగా? ఇంకా నీ కేం కావాలి?

చం: ఈ లోకంలో సుఖమెక్కడిది బాబూ,
దానువినా నిర్ధన దుఖీ
తృష్ణావశ ధనవాన్
కహూ నసుఖ సంసారామే
సబజగ దేఖో ఛాన్—

వర్త: చందనా యోగుల మాటల కేంగానీ ఇటు చూడు ఈ భోగభాగ్యాలన్నీ నీవి. నన్ను వివాహం చేసుకొని సుఖంగా ఉండిపో.

చం: ఆ. (దెబ్బ తిన్నట్టు) మీరూ ఇంతేనా? ఏదో దయావంతు లనుకున్నాను.

వర్త: దయ ఉండబట్టే ఈ మాటంటున్నాను.

చం: ఆ మాటనకండి నా దారిని నన్ను పోనివ్వండి. ఇంతదాకా తలదాచుకో నిచ్చినందుకు ధన్యవాదాలు.

వర్త: అదేం లాభంలేదు. నీవు నా దానివి. నా యింట్లో ఉన్నావు—నన్నెవ్వరూ ఆపలేరు.

చం: ఎవరాపుతారు నాయనా నీ అంతఃకరణమే నిన్నాపాలి. నే నెదో లోక కల్యాణమూర్తి అవతరిస్తాడని, ఆయన తిరిగి మానవులో కరుణపోస్తాడని కాచుకొని ఉన్నాను. నన్ను వదలిపెట్టు. నా కివేవీ వద్దు....

వర్త: చందనా...(పెనుగులాడిన శబ్దం)

చం: (కోపంతో) ఆగు. నన్ను తాకితే దగ్ధమైపోగలవు. లోకంలో ఇంకా శీలం జీవంతో ఉంది. జాగర్త.......

వర్త: (గాభరాపడి) ఏమిటీ రౌద్రమూర్తి.... నిజమే....నా కళ్ళే మూసుకుని క్రమ్ముతున్నావే... చందనా క్షమించు నేనేం చేయను. కౌశాంబి పట్టణం వెడుతున్నాను. అక్కడ నిన్ను దిగబెట్టి వస్తాను.

చం: కౌశాంబికా? ఆ. నా భాగ్యం పండింది అక్కడే ఆ దయామయుడు దర్శనమివ్వాలి. పద బాబూ...


కరుణ నొప్పించుటే నరకమ్ముగా మనస్సు
కరుణతో నింపరా స్వర్గమ్ము దొరకురా
కరుణ మాత్రమె కాదు సఖుడు జీవమ్ముగా
కరుణ హృదయమును పండి కరుణ
సూదింపరా

(కౌశాంబి పట్టణం బజారు. కోలాహలం. బానిసల బేరసారాలు జరుగుతున్న ధ్వనులు)

చం: ఏమిటక్కడ ఇందరు ఆడపిల్లలున్నారు. ఇలా అందరూ వచ్చి నన్ను చూస్తున్నారేమిటి?


వర్త: అది...అది బానిసల విపణి. ఇక్కడ బానిసల నమ్ముతారు.

చం: మరి మన మెందు కిక్కడ?



అప ఉప స్పృశ్య—

—ఫోటో : కె. లక్ష్మణ్



# క్రాకౌ దృశ్యం

(పోలిష్ చిత్రం)

—చిత్రకారుడు: విసోల్కో విస్కి

వర్థః (నవ్వి) పెర్రిదానా, వృధాగా నిన్ను వదిలి వేయలేక వచ్చాను అమ్మి వెళ్ళిపోతాను, నీ గతి నీది—

చం: నిన్నమ్ముతావా? నన్ను, మనుషులను అమ్ముతారా? ఎంత ఘోరం

కరుణలేని జగతి నరకకూపమ్మయ్యె
మనిషిగుండె నల్లమట్టియయ్యె
బ్రదుకు చేదు విషపు పాత్రయై పోయెను
ఎపుడు పతువోయి యింక స్వామి?

వేశ్య: ఏమయ్యా ఎంతేమిటి?

వ: చూచి మాటాడివ్వా, చక్కనిచుక్క

వేశ్య. చక్కదనాలకేంలే—ఎంత?

వర్థి, చక్కదనమేగా మాకు కావలసింది? పదివేల నిష్కాలు—ఒకేమాట

వేశ్య ఆ ఆ, తగే బేరం చెప్పు,

వర్థి, బేరం గిరం లేదు—పట్టణంలో పేరుపోసిన దానివి...

వేశ్య ఇవ్వుస్తాను

వర్థ. దాని రెండు వేలివ్వండి—

వేశ్య సరేగానీ ఇదో తీసుకో.

వర్థ, (రూకల సంచం) ఇదో రత్నం మా చేతిలో పెడుతున్నాను మా శక్తికొద్ది విలువ—వస్తా చందనా,

వేశ్య ఈ మాటల కేంలే —చూద్దాంగా ..

చం. ఏమిటీ దాసిగా అమ్మేశాడా నన్ను .. అవ్వా నీకైనా దయలేదా? ఎంత డబ్బు కక్కుర్తి?

ధనము లేదని పేద తలడిలుచున్నాడు
ధనవంతు డాశతో తన్ను కొనుచున్నాడు
కనరాదు సౌఖ్య మీ కటిక లోకమునందు
పనికిమాలిన దుఃఖపథము జీవితము ...

వేశ్య పదవమ్మా చందనా?

చం అవ్వా ఇన్ని నిష్కాలు పోసి కొన్నావే—ఏం చేసుకొంటావ్ నన్ను?

వేశ్య. బంగారం చేసుకొంటాను వెఱిదానా ఇక నీ దుఃఖాలన్నీ గట్టెక్కాయనుకో నిన్ను పూలల్లో పెట్టి పూజిస్తాను బంగారంలో రత్నాలలో ముంచి తేలుస్తాను పంచభక్ష్య పరమాన్నాలతో మృష్టాన్న భోజనం పెడతాను పట్టు పుట్టాలు కట్టబెడతాను నీ కన్నె పాదాలముందు ఊరి యువకుల గుండెకాయలను నైవేద్యం పెడతాను .. పుర పురుషు లంతా ఇక నీ దాసులే ...

చంద ఆఁ అందుకా? అంగుకా? బాగుంది —ఘోరం — అబ్బ ఎంత గంద్రగోళ్యగా పరిణమించింది నా రూపు! ఈ రూపంతోనే కదా నా నరక ద్వారాలు తెరుచుకుంటున్నవి. ఎంత పాడయిపోయింది భారత జాతి ఈ నరకాన్ని కరుణాధామంగా చేసే పుణ్య పురుషుడు ఎప్పుడు వస్తాడో ఎప్పుడో హింసామయ భూమికి అహింసా దృష్టి యిచ్చే మహా వీరు డెప్పుడు కనపడతాడో?

వేశ్య. చందనా .పద మరి.

చంద నే రాను ..నీ పాపిష్టి కొంపలో నేను అడుగుపెట్టలేను నన్ను క్షమించు

(మిగతా ౬౩ వ పేజీలో)

# ★ జిన దేవుడు ★

(6 వ పేజీ తరువాయి)

వేశ్య: ఓహో గడుగ్గాయవే! ఇదేం నీ యిష్టమా? నీవేం స్వతంత్రురాలివా? డబ్బిచ్చి కొన్నాను. నీవు నా దాసివి. పద ముందు. ఇంకా రాజ్యం ధర్మం ఉంది దేశంలో దాసీల అవసరం—

చంద: రాను, ఏం చేసినా రాను. ఈ దౌర్భాగ్యాన్ని ఆపే పుణ్యాత్ములే లేరా? లేరా?

వేశ్య: రావూ? (జుట్టుపట్టి లాగుతున్న శబ్దం)

చంద: అమ్మో! అమ్మో....

(వృషభసేనుడు వస్తాడు)

వృష: ఏమిటమ్మా యిది? అలా లాగుతున్నావేం?

వేశ్య: మీరైనా చెప్పండి వృషభసేనులవారూ! ఈ దాసీని బజారులో రెండు వేల నిష్కాలకు కొన్నాను. అదిప్పుడు రానంటూ ఉంది. పైగా నన్నే మీరంటారా? రాదా చందనా?

వృష: ఏమిటమ్మా యీ సంగతి?

చంద: నేనో అనాథనండి. ఈ బాధుకొనే నీడ ఇస్తాడని ఒక పెద్దమనిషి నమ్మితె నన్నిలా చేశాడు. ఈవిడ నన్ను వేశ్యను చేయాలని చూస్తుంటే వస్తే నేను వెళ్ళను

వృష: అవా పాపం ఏదో గొప్పింటి బిడ్డలా ఉంది. అనవసరంగా బాధించకు.

వేశ్య: మరి నా డబ్బు ...

వృష: అదే— ఈ దాసీల అమ్మకం దారుణంగా పెరిగిపోతున్నది. అందుకని నీ విలువ సొమ్ము నేను ఇచ్చివేస్తాను, మా యింటికి తీసుకుపోతాను.

వేశ్య: సొమ్మిచ్చినా ఎంత ఆశ పెట్టుకొని కొన్నాను ఇదంతా....

వృష: అదేం ప్రయోజనం లేదమ్మా....

వేశ్య: పెద్దలే ఇలా గదిరిస్తే ఏం చెయ్యం? పోనీ నాది నాకివ్వండి....దాని కర్మ అలా ఉంది— తూగుటుయ్యాలలో ఊగలేక....

వృష: ఇదో అవు—నీ సొమ్ము లెక్క పెట్టుకో వెళ్ళు ...

చంద: కరుణగలవారింకా ఉన్నారు— కాబట్టే ఇలా బ్రతకాలనిపిస్తున్నది లోకంలో.

(ఇద్దరు దాదవాళ్ళ గొంతులు)

సుందరి: ఏం, దరీ విన్నావటే ఘోరం?

సుందరి: ఏమిటది సుందారం?

సుం: ఆ పెద్దసెట్టి వృషభసేనుడు లేడూ ఓ చందన అనే దాసీని తెచ్చాడే— ఏదో రాచ కన్నెలా ఉంటుందా పిల్ల. ఎంతో మర్యాదగా చూస్తూ దాసిగా కాక ఇంటిలో మనిషిలా చూస్తూ వచ్చాడట.

సుం: కాను మరి. ఆయన ధర్మబుద్ధి నగరమంతా ఎరిగిందేగా?

సుం: ఆయన లేకపోతే మరి యింటో ఆడవాళ్ళేమో ఆవిడ రూపం గుణం అవి చూచి కంట్లో నిప్పులు పోసుకుంటున్నారా— వెంటనే చందనను తల గోడి చేయించి ఒక గదిలో బంధీ చేసివేశారట. ఓ ముద్ద పడవేస్తున్నారంతే. పాపం ఆ పిల్ల ఎంత సహనం కలదో అలాగే కన్నీళ్ళు క్రుక్కుకుంటూ ఉంది. ఎప్పుడో ఏ మహానుభావుడో వస్తాడని ఎదురుచూస్తూ ఉంటుంది....

సుం: కావచ్చు. ఊళ్లో మహావీరవర్ధమాను లనే తీర్థంకరులు తిరుగాడుతుండగా....

(చందన బందీగా)

చంద. పుట్టుక రాజవంశమున<br>
పువ్వుల నవ్వుల పెంపకమ్ము; ఏ<br>
కట్టడి కర్మమో ఎ...<br>
కారడవిన్ బడిపోతి, దాసినై<br>
వెట్టలు సేయకే యిటుల నీ<br>
యిట బంధితురాలనైతి, ఇం<br>
కెట్టి దురాగత<br>
మ్ము సుభవించగ నుంటినో<br>
ఎంత పాపినో!....

ఇంతకూ ఇదంతా పూర్వజన్మ కర్మ కాక పోతే ఇంత ధర్మాత్ముని యింటిలో ఇంత అగడ మేమిటి? ఏమి లోకం? ఎక్కడి శాంతి? ఏది సుఖం?

(వీధిలో కోలాహలం జనం సంభాషణలు)

సుం: అబ్బ ఎంత దారుణం— వర్ధమాన మహావీరుడు ఆరు నెలలుగా ఆహారం లేకుండా నిత్యుపవాసం చేస్తున్నారట.

సుం: ఆ మహాత్ముని కేవో నియమాలున్నవట. అవన్నీ నెరవేరినవారి భిక్ష చేస్తాడట. ఒక్కొక్కప్పుడు నగర వీధులలో భిక్షాపాత్రతో తిరుగుతాడు కాని ఎక్కడా ముట్టడం లేదు. ఏ పుణ్యాత్మురాలి భిక్ష కోసం కాచుకుని ఉన్నాడో జినతీర్థంకరుడు.

(ఈ ధ్వనులు దూరమైపోతాయి)

చంద: ఏమిటి ఆ మహానుభావుడు ఆ తీర్థంకరుడు వచ్చాడా? ఆయనకే ఆహారం లేదా? అయ్యో నేనే నిర్బంధంలో ఉండిపోయానే ఆ మహావీరుని నిత్యుపవాసం ఎలా మాన్పను... నే నిప్పుడు దాసిని. పైగా బందిని. ఈ కొద్ది సంగతి అంటటి ఎలా చెప్పను. ఎన్నాళ్ళో మహానుభావుని కోసం కాచుకున్నాను... ఎన్నాళ్ళకు? లోకంలో ఇక హింసయూ, క్రౌర్యం నుంగిపోతుంది. కరుణారసంతో మానవత ఇక అప్రతిమమైపోతుంది మతం పేర జరిగే పశుబలులూ అశ్వమేధాదులూ అంతరిస్తాయి, అహింసా ధర్మం ప్రతిష్ఠితమౌతుంది. జైనం దిగ్విజయమవుతుంది. రక్తపాతమైన భూమి పాప పంకిలం క్షాళితమైపోతుంది. ఏదీ నా దేవుడు నా జినదేవుడు — ఏడీ!... అదుగో— నల నడయాడుతున్నాడే .. అయ్యో అయ్యో.

(జనమంతా మహావీరుడు - వర్ధమానుడు అదుగో అదుగో అంటూ కలకలం)

చం: అదుగో మహావీరుడు వీధిలో వస్తున్నాడు. ఎక్కడా భిక్ష స్వీకరించటం లేదు.

ఒ. గొం: ఆ భగవాన్ రా. రా ఇదో భిక్ష— ఇదో....ఇదో....

(సంకెళ్ళు తెగి తలుపులు విరిగిపోయిన శబ్దం — ఆమె ముందు కురికిన సవ్వడి)

రెండో గొం; ఆ అదుగో మహావీరుడు వృషభసేనుని భవనం ముందు ఆగాడు

చంద: భగవాన్ కరుణామూర్తీ ఇదో భిక్ష పరిగ్రహించు

ఒక గొం ఏమిటి అద్భుతం. ఆశ్చర్యం. మహావీరుడు దాసి చందన చేతి భిక్ష స్వీకరించాడు ఆమె సంకెళ్ళు విడిపోయినవి. (జనుల శబ్దం) ధన్య చందనాదేవి ధన్య...జయ వర్ధమాన మహావీర జయజినదేవ తీర్థంకర.

చంద: (లేక నేపథ్య గీతంగా)

జన్మ ధన్య అయినామో భయా<br>
పాప కలంక సకల భవితమ్మో<br>
హా కరుణాకర జినవరదేవ<br>
భవభయమే పాయె నీ సుమసేవ!!

(శ్రేణిక బింబిసార

"ఎస సురాసుర మణుసింద వందిదం<br>
ధోదఘాయి కమ్మమలం<br>
పణమామి వద్ధమాణం<br>
తిత్థం ధమ్మస్స కత్తారం"

(కుందకుందాచార్య ప్రవచనసారం)

(ఆలిండియా రేడియో<br>
ప్రసారితం.)